
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 1, డిసెంబర్ 2023 | 16 పేజీలు

## ఓటు హక్కును వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు



16లో...

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఓటు హక్కు ఉపయోగించుకున్న అభ్యర్థులు
- అధికారుల నిరంతర పర్యవేక్షణ
- గట్టి నిఘా ఉంచిన పోలీస్ శాఖ
- కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఒకటి, రెండు చెదురు మదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. వివిధ పార్టీల అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. అధికారులు నిరంతరం పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. ఆయా కేంద్రాల్లో సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టారు. ఒకటి, రెండు చోట్ల ఈవిఎంలు మొరాయించినప్పటికీ వెంటనే సమస్యను అధిగమించి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా చూశారు.







16 లో..

## పోలింగ్ సెంటర్లను సందర్శించిన అదనపు సిపి తరుణ్ జోషి



16లో...

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త: ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు రాచకొండ పోలీస్ కమిషనరేట్ అదనపు సిపి తరుణ్ జోషి అన్నారు. గురువారం నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీలు

## ఓటుహక్కును వినియోగించుకున్న కలెక్టర్, ఎస్పి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఓటు హక్కును జిల్లా యస్.పి కె.అపూర్వరావు వినియోగించుకోగా, జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ పట్టణంలోని చెన్నకేశవ హైస్కూల్ బొట్టుగూడ, నల్గొండలో ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## నాగార్జునసాగర్‌పై పంతం నెగ్గించుకున్న ఏపి ప్రభుత్వం

- ఒంగోలు చీఫ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో గేట్లు ఎత్తిన అధికారులు
- ప్రాజెక్టు కుడికాలువ నుండి నీటి విడుదల
- 2వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు
- నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఏపి తెలంగాణ మధ్య మరోసారి నీటి వాటా కొరకు వివాదం



16లో...

# చిట్యాలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**చిట్యాలరూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు చిట్యాల మండల వ్యాప్తంగా గురువారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 18 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో 52 పోలింగ్ కేంద్రాలుండగా మొత్తం 46,831 ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 20,808మంది, స్త్రీలు 20,086 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 40,894మంది ఓటర్లు వీరిలో పురుషులు 20,808 మంది, స్త్రీలు 20,086 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.32 శాతం పోలింగ్ నమోదైంది. చిట్యాల మున్సిపాలిటీ, గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఆరు గంటల దాటిన పోలింగ్ జరిగింది. మండలంలోని సుంకెనేపల్లిలో 60వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో వీవీప్యాట్ మొరాయించటంతో సుమారు గంటపాటు పోలింగ్ నిలిపివేశారు. అనంతరం పోలింగ్ యధావిధిగా కొనసాగింది. ఎలికట్టెలో గ్రామంలోని రెండు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం మొరాయించడంతో మరో మిషన్ తెప్పించి పోలింగును అధికారులు కొనసాగించారు. ఈ పోలింగ్ కేంద్రంవద్ద ఓటర్లతో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు గుమిగూడటంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. పోలీంగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేశారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ రవి పర్యవేక్షించారు.





# ఓటుహక్కు వినియోగించుకున్న అభ్యర్థులు



**చిట్యాలరూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త**

చిట్యాల మండలానికి చెందిన పలువురు నాయకులు,శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటుహక్కు ఆయా గ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.మండలంలోని గుండ్రాంపల్లిలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసీరెడ్డి దయాకర్‌రెడ్డి, వట్టిమర్తి గ్రామంలో బీఎస్పీ పార్టీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని దంపతులు, వనిపాకలలో స్వతంత్ర అభ్యర్థి మేడి సంతోష్ కుమార్, మున్సిపాలిటీ కేంద్రంలో బీఎల్ఎఫ్ అభ్యర్థి నూనె వెంకటస్వామి, స్వతంత్ర అభ్యర్థులు గంటెపాక స్వామి, మేడి నరేష్‌లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను అభ్యర్థులు సందర్శించి,ఓటింగ్ సరళిని పరిశీలించారు.చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం, బిఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి నూనే వెంకటస్వామి పరిశీలించారు. వెలిమినేడులో పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం, సిపిఎం పార్టీ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

# రాజాపేట మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**రాజాపేట ప్రభాతవార్త:**

ఆలేరు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం సందర్భంగా గురువారం ఆలేరు అసెంబ్లీ పరిధిలోని రాజాపేట మండలంలో అన్ని గ్రామాలలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాజాపేట మండలంలో 74.62 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఉదయం 7 గంటల వరకే ఓటర్లు మొత్తం 40 బూతుల వద్ద ఓటు కోసం క్యూ లైన్‌లో నిలుచున్నారు. ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు కల్పించారు. ఓటర్ స్లిప్‌తో పాటు ఎన్నికల సంఘం ప్రకటించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్ళిన ఓటర్లు ఓటు వినియోగించుకున్నారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలు మధిర గ్రామాలలో మొత్తం 29,364 ఓట్లు ఉండగా పురుషులు 14,653 మహిళలు 14,711 ఓట్లు ఉన్నాయి. మండలంలో నాలుగు సమస్యాత్మక, ఏడు సెమీ క్రిటికల్ గ్రామాలు ఉండగా ప్రత్యేక పోలీసు బందోబస్తు పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించారు. కాగా ఎన్నికల్లో 21 మంది పోటీ చేస్తుండగా నలుగురు అభ్యర్థులు రాజాపేట మండలం నుండి పోటీలో ఉండగా వారితోపాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపలనఇల జ్యోతి ప్రవీణ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ పులువురు ప్రముఖులు వారి గ్రామాలలో ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా ప్రచారం పోలింగ్ సరళి అన్ని గ్రామాలలో జరిగింది. ఆయా పార్టీల నాయకులు తమ పార్టీ గెలుపు కోసం శ్రమించారు.





# హోరాహోరిగా ముగిసిన పోలింగ్.. స్వల్ప ఉద్రిక్తతల నడుమ ఓటింగ్

పలు చోట్ల ఈవిఎంల మొరాయింపు..గంట అలస్యంగా ఓటింగ్

బంగారుగడ్డలో స్థానికేతరులను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు



**మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త**

మిర్యాలగూడ నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు స్వల్ప ఉద్రిక్తత నడుమ ప్రశాంతంగా ముగిశాయి. మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లిలో ఈవిఎం మొరాయించడంతో పోలింగ్ గంట అలస్యంగా ప్రారంభమైంది. అప్పటికే కేంద్రాలకు వచ్చిన ఓటర్లు కిందకూర్చుకొని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అదే విధంగా పట్టణంలోని సుందర్‌నగర్, వేములపల్లి మండలంలోని తోపుచర్లలో సైతం ఈవిఎంలు మొహరించడంతో పోలింగ్ అధికారులు వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేశారు. పట్టణంలోని బంగారుగడ్డకాలనీలో 120, 121,122 పోలింగ్ కేంద్రాల్లో స్థానికేతరులు ఓటేసేందుకు రాగా స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. అదే విధంగా పట్టణంలోని రెడ్డికాలనీ పోలింగ్‌బూత్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప తోపులాట జరగగా పోలీసులు వెంటనే వచ్చి ఇరుపార్టీల కార్యకర్తలను పంపడం జరిగింది. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుండి తరలించారు. అదే విధంగా మిర్యాలగూడ మండలంలోని కిష్టాపురంలో కాంగ్రెస్‌కు ఓటేయ్యాలంటూ ప్రచారం చేస్తున్న కార్యకర్తను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. దామరచర్ల మండలం రాళ్లవాగుతండాలో సైతం పార్టీ గుర్తులతో పోలింగ్ ఏజెంట్లు ప్రచారం చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. మొత్తం 263 కేంద్రాల్లో పోలింగ్ జరగగా సాయంత్రం 5గంటల తర్వాత కూడా ఓటర్లు క్యూలో నిలిచి ఉన్నారు. మండలంలోని వాటర్‌ట్యాంక్‌తండాలో రాత్రి 8గంటల వరకు పోలింగ్ జరిగింది. అదే విధంగా ఎన్ఎస్‌పి క్యాంపు పోలింగ్ కేంద్రంలో 7గంటల వరకు ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. బంగారుగడ్డలో చివరి 5గంటలకు స్థానికేతరులు మళ్లీ ఓటేసేందుకు కేంద్రం వద్దకు రాగా ఇరువర్గాలు ఘర్షణపడ్డాయి.

# మందకొడిగా ప్రారంభమై..ఊపందుకున్న ఓటింగ్

మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..77.52 శాతం నమోదు

మొత్తం 2,31,391 ఓటర్లు.. పోలైన ఓట్లు 1,79,393

పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళీని పరిశీలించిన అభ్యర్థులు..గంటల తరబడి క్యూలో నిలిచిన ఓటర్లు

**మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త:**

తీవ్ర ఉత్కంఠను రేపుతున్న మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో గురువారం ఉదయం 7గంటలకు మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ రాత్రి వరకు ఊపందుకున్నాయి. పలు కేంద్రాల్లో 7గంటల వరకే ఓటేసేందుకు ఓటర్లు రాగా కొన్ని చోట్ల అలస్యంగా ప్రక్రియ ప్రారంభమై సాయంత్రానికి 77,52 శాతం పోలింగ్ నమోదైంది. పలు పోలింగ్ కేంద్రాలను వివిధ పార్టీల అభ్యర్థులు స్వయంగా పరిశీలించి ఓటింగ్ సాగుతున్న తీరును పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియలో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు పట్టణంలోని డౌహిల్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటేసినట్లు ప్రదర్శించారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పట్టణంలోని 15వ వార్డు చైతన్యపాఠశాలలో తన ఓటును వినియోగించుకున్నారు. అదే విధంగా మిర్యాలగూడ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కుటుంబ సమేతంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సాధినేని శ్రీనివాస్‌రావు తమ ఓటును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్-నాగలక్ష్మి ధంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదే విధంగా మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డితో పాటు కుటుంబ సభ్యులు తమ ఓటుహక్కును మిర్యాలగూడ మండలం కొత్తగూడెంలో వినియోగించుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సాయంత్రం 5గంటల వరకు పోలైన వివరాల ప్రకారం.. మొత్తం ఓటర్లు 2,31,391 ఓటర్లు ఉండగా పోలైన ఓట్లు 1,79,394 పోలైనట్లు ఎన్నికల అధికారి చెన్నయ్య తెలిపారు.





# కామేపల్లిలో పోలింగ్ ప్రశాంతం

**- ఉదయం నుండే బారులు తీరిన ఓటర్లు - మొరాయించిన ఇవిఎంలతో అవస్థలు పడిన ఓటర్లు**

**- పండితాపురంలో భారీ పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్- సందర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ**

*కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:* కామేపల్లి మండలంలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ గురువారం భారీ పోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా సాగింది. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో ఏరా ్పటు చేసిన 36 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం 7 గంటల నుండే క్యూ కట్టారు. నూతన ఓటర్లు ఓటు





హక్కు వినియోగించుకునే విషయంలో ఆసక్తిని కనబరిచారు. పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. చంటిబిడ్డలతో తల్లులు పోలింగ్ కేంద్రానికి విచ్చేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివా ్యంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు ఎంపిక చేసిన ప్రత్యేక





సిబ్బందితో ట్రైసైకిళ్ల ద్వారా వారి ఇంటి నుండి తరలించారు. ర్యాంపుల ఏర్పాటు, ట్రైసికిళ్ల ద్వారా తరలింపుతో దివ్యాంగులు సులువుగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. వయో వృద్ధులు కూడా ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నెమలిపురి, కొమ్మినేపల్లి, కామేపల్లి, ఎ ాతానిగూడెం తదితర పోలింగ్ కేంద్రాలలో ఈవిఎంలు పనిచేయకపోవటంతో ఓటర్లు అవస ్థలకు లోనయ్యారు. ఓటింగ్ ప్రక్రియ కూడా గంట పాటు నిలిచిపోయింది. పోలింగ్ కేంద్రాల



వద్ద 144 సెక్షన్ విధించి సింగరేణి రూరల్ సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై పి. ప్రవీణ్ కుమార్ సారధ్యంలో భారీగా పోలీస్ బందోబస్తు నిర్వహిం చడంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో ఇటు రాజకీయపక్షాలు, వారి మద్దతుదారులు, అటు పోలీసులు, అధికారులు, ఉద్యోగులు, ఓటర్లు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో కంటే ఈ సారి ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. మొత్తం మీద ఆది అంతం అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ తూపాకీ నీడన సాగింది. అతి సమస్యాత్మక గ్రామం పండితాపురంలో భారీ పోలీస్ బందోబస్తు నడుమ పోలింగ్ నిర్వహించారు. కొమ్మినేపల్లి, ముచ్చర్ల, సాతాని



గూడెం పోలింగ్ కేంద్రాలను ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్ధి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సందర్శించారు. పోలింగ్ ప్రక్రియను ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, సెక్టోరియల్ ఆఫీసర్లు భూక్యా తారాదేవి, భూక్యా శంకర్, వరప్రసాదరావులు పర్యవేక్షించారు. రాత్రి 9గంటల వరకు నెమలిపురిలో పోలింగ్ సాగింది. మొత్తం మీద మండల వ్యాప్తంగా సుమారు 86శాతం పోలింగ్ నమోదు అయింది. పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బంది ఓటర్లకు త్రాగునీటి సదపాయం కల్పించారు. పోలింగ్ సిబ్బందికి భోజన సదుపాయం కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద డాక్టర్లు నెల్లూరి చందన, జి. శిరీష సారధ్యంలో వైద్యసిబ్బంది వైద్యశిబిరాలను నిర్వహించి అవసరమైనఓటర్లకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.

## నేరాలు-దారుణాలు

### మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు



*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త*

మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గత ఎన్నికలకంటే ఈసారి ఓటర్లు ఎక్కువ సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రారంభంలోపోలింగ్ కేంద్రాలు బారులు తీరిన ఓటర్లతో కళకళలాడగా 11 గంటల నుండి 2 గంటల వరకు మందకొడిగా నడిచింది. కొన్ని పోలింగ్ కేంద్రాలలో 2 గంటల తరువాత అనూహ్యంగా ఓటర్లు పెరగగా నిబందనల మేరకు 4 గంటలకు గేట్లు మూసినా పోలింగ్ 5 గంటల వరకు కొనసాగింది.

### ఆ మాజీ అమాత్యునికి అవమానం

***-ఓ పబ్లిక్ సెక్టార్ ఉద్యోగి బదిలీలో రచ్చ -తక్షణం ఆపాలని కోరినా పట్టించుకోని యంత్రాంగం-కాంగ్రెస్ వస్తే పరిస్థితులు తారుమారు -దీనికోసం అప్పుడే మంతనాలు***

*అశ్వారావుపేట-ప్రభాతవార్త*

ఆ పబ్లిక్‌సెక్టార్ లో ఓ ఉద్యోగి బదిలీ వ్యవహారం చుట్టూ రాజకీయాలు అల్లుకుంటున్నాయి. ఏకారణం చేతనో హటాత్తుగా ట్రాన్స్ ఫర్ చేశారు. అందుకు మేనేజ్‌మెంట్ కి వారి కారణాలు వారికుంటాయి. పాలనాపరమైన సౌలభ్యం కోసం ఇలాంటి వెలసుబాట్లు తప్పవు. అవి తప్పని కూడా అనలేము. ఐతే ఇక్కడ ఒక పర్యవసానం చోటుచేసుకుంది. బదిలీ ఎందుకు జరిగినా., అది జరగ్గానే ఓ మాజీ అమాత్యులు ఈవిషయంలో జోక్యం చేసుకున్నట్లు తెలిసింది. కేవలం ఉద్దేశ్యపూర్తకంగా ఇది చేశారని, పునరాలోచించుకుని తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన యాజమాన్యపు అగ్రజులను కోరారట. కానీ ఈమాటకు కనీస విలువ ఇవ్వకుండా మీకు చేతనైంది చేసుకోండి అన్నచందంగా చాలా అవమానకర పరిస్థితుల్లో ట్రీట్ చేసినట్లు ఆయన ప్రధాన అనుచరులు నొచ్చుకుంటున్నారు. పరిస్థితులు మారబోతున్నాయని, ఇందుకు కారణమైన అధికారులు ఒక్కసారి ఆలోచించుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ బదిలీని ఆపాలని ఆ మాజీ అమాత్యుని అంతరంగికులు కోరుతున్నారు.

# ఇల్లెందులో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**-మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగిన పోలింగ్**

**-2గంటల తర్వాత భారీగా తరలివచ్చిన ఓటర్లు**

**-సాయంత్రం 5గం వరకు 78.34శాతం పోలింగ్**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలు ప్రశంతాంగా





ముగిసాయి. నియోజకవర్గంలోని ఇల్లెందు, ఇల్లెందు పట్టణం, గార్ల, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లిలో మొత్తం 241 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ 1గంట వరకు



మందకొడిగా సాగిందనే చెప్పొచ్చు. 2గంటల తర్వాత ఒక్కసారిగా ఓటర్లు ఓటు వేసేందుకు తరలిరావడంతో పోలింగ్ కేంద్రాలన్నీ కిటకిటలాడాయి. సాయంత్రం 4గంటలకే పోలింగ్ సమయం ముగియడంతో అధికారులు పోలింగ్ కేంద్రాల గేట్లకు తాళాలు వేశారు. దీంతో కొంత మంది ఓటువేయకుండానే వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. 4గంటలలోపు పోలింగ్ కేంద్రాల్లో బారీగా ఓటర్లు ఉండటంతో కొన్ని కేంద్రాల్లో 6గంటల వరకు పోలింగ్ కొనసాగగా పట్టణంలోని 114 పోలింగ్ కేంద్రంలో రాత్రి



8.30వరకు పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. దీంతో సాయంత్రం 5గంటల వరకు 65.2శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఉదయం 7గంటలకు



ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ 9గంటల వరకు 9.52శాతం, 11గంటలకు 20.82శాతం, 1గంట వరకు 39శాతం, 3గంటలకు 56.91, 5గంటలకు 65.2శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గానికి సంబందించి భారాస అభ్యర్థి బాణోత్ హరిప్రియ, కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం అన్ని పోలింగ్ భూతులకు తిరుగుతూ ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎన్నికలకు సంబందించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్సీ రమణమూర్తి, సీఐ కరుణాకర్‌లు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.





# ప్రశాతంగా ముగిసిన పోలింగ్..

మండలంలో రెండు టెండర్ ఓట్లు నమోదు

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 30 (ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండంలో గురువారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీ సమేతంగా సొంత ఊరు అయిన లింగవారిగూడెంలో ఓటు హక్కును వినియోగించున్నారు. సిపిఎం బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్శి దోనూరి నర్సిరెడ్డి సొంత ఊరు అయిన అల్లందేవిచెర్వు గ్రామంలో, బిజెపి బలపర్చిన అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి మల్లారెడ్డిగూడెం, మాజీ ఎమ్మెల్సీ



కర్నె ప్రభాకర్ నారాయణపురంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాధానగర్ తండాలో 1.30 గంటల సమయం ఇవిఎం మొరాయించింది. డాకు తండాలో ఉదయం సుమారు 45 నిమిషాల పాటు ఇవిఎం మొరాయించింది. తర్వాత పనిచేయడంతో పోలింగ్ సజావుగా సాగింది. నారాయణపురంలోని పోలింగ్ కేంద్రం నెం. 100 కందుల సత్తయ్య అనే ఓటరుల ఓటు వేయాలని వెళ్లడంతో వెంటనే ఈ విషయాన్ని ఆర్‌ఓకు తెలుపడంతో ఆర్‌ఓ టెండర్ ఓటు వేయించారు. అదే విధంగా 99 బూతు పోలింగ్ కేంద్రంలో గుజ్జ గ్రామానికి చెందిన యర్ర సందీప్ తన ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాగా అప్పటికే వేసినట్లు ఉంది. ఆర్‌ఓ టెండర్ ఓటు వేయించారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి బూత్ నెం. 100,99లల్లో లైన్‌లో ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేపట్టారు.

# హుజూర్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

– 84.41 శాతం పోలింగ్

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 30 (ప్రభాతవార్త





హుజూర్‌నగర్‌లో అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సమయం ముగిసినా ఓటరు ్ల ఉండటంతో 6గంటల తర్వాత కూడా పోలింగ్ నిర్వహించారు. హుజూర్‌నగర్‌లో 84. 41 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణం, మండలంలో మొత్తం 50,001మంది ఓటర్లు ఉండగా 42,206 ఓట్లు పోలయ్యాయి. అందులో మహిళలు 21,907, పురుషులు 20,294మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్ని పో లింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# గరిడేపల్లిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

– వెలిదండలో ఇరువర్గాల ఘర్షణ

గరిడేపల్లి,నవంబర్ 30 (ప్రభాతవార్త



మండలంలో ఒకటి రెండు సంఘటనల మినహా గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని వెలిదండ, తాళ్లమొల్కాపురం, గడ్డిపల్లిలో చెదురుమెదురు సంఘటనలు జరిగాయి. వెలిదండ గ్రామంలో మాత్రం ఇ రు వర్గాల మధ్య ఘర్షణ జరిగి రాళ్లు రువ్వుకున్నారు. ఈసంఘ టనలో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామంలో కొద్దిసే పు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. మండలంలో 42 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయగా, పోలింగ్‌లో ఉదయం నుంచే ఓటరు ్ల పెద్ద సంఖ్యలో బారు లు తీరారు. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు ఉదయం 7గంటల వరకే పోలింగ్



స్టేషన్‌కు వెళ్లి తమ ఓటు హ క్కును వినియోగించుకుని పనులకు వెళ్లిపోవటం కనిపించింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. వృద్ధులకు వీల్‌చైర్ సౌకర్యాన్ని, పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని, పోల్‌చిట్టిలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేశారు. కీతవారిగూడెం లో ఈవిఎంలు వరుస క్రమం తప్పుగా ఉందంటు దాన్ని మార్చాలను నాయకులు కోరటంతో దానిని వరుస క్రమం మార్చారు. తాళ్లమొల్కాపురం గ్రామంలో ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. పోలీసుల చొరవతో సద్దుమణిగింది. మండలంలోని సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ముందస్తుగా అవసరమై బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోలేదు. వెలిదండలో తప్ప మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# నేరేడుచర్లలో ప్రశాంతంగా పోలింగ్

– కందులవారిగూడెంలో మొరాయించిన ఈవీఎం

నేరేడుచర్లటౌన్ నవంబర్ 30 (ప్రభాతవార్త





అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నేరేడుచర ్లపట్టణం, మండలంలో గురువారం పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రశాంతంగా జరిగింది. మండలంలోని కందులవారిగూడెం గ్రామంలోని 41వ బూత్‌లో ఒక గంటసేపు ఈవీఎం మొరాయించింది. విషయం తెలుసుకున్న సాంకేతిక సిబ్బంది పోలింగ్ బూత్‌కు చేరుకొని మరమ్మతులు చేయడంతో 8 గంటల తర్వాత పోలింగ్ ప్రారంభమైంది. నేరేడుచర్లలోని చింతబండ ప్రాథమిక పాఠశాలలో పో లింగ్ బూత్‌లో బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి కుటుంబసభ్యులు, బిఎస్‌పి అభ ్యర్థి రాపోలునవీన్ కుమారులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నేరేడుచర్ల పట్టణం, మండలంలో 26 కేంద్రాల్లో 43 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో పోలింగ్ అధికారి, అసిస్టెంట్ పోలింగ్ అధికారితో పాటు సిబ్బంది, ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐలు, 8 మంది ఏఎస్ఐలు, 21మంది పోలీస్ కానిస్టేబుల్స్, 35 మంది హోంగార్డులు, సమసా ్యత్మక గ్రామాలైన మేడారం, కల్లూరు. పెంచికల్‌దిన్న, దిర్శించర్ల గ్రామాలకు మూడు సెక్షన్ల ఆర్ ్మడ్ సిబ్బంది 4రూట్లుగా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ నిర్వహించారు. నేరేడుచర్ల ఎస్ఐ పి. పరమేష్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 30 (ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్యకళ్యాణంను అర్చ కులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యు లు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

నాగార్జునసాగర్, నవంబర్ 30, (ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లోని బూతుల వారిగా వివరాలు నాగార్జునసాగర్‌లో 97 నుండి 110 నెంబర్లు గల 14 బూతులు ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో 13,305 ఓటర్లుగా ఉండగా 7,676ఓట్లు పోలయ్యాయి. 58శాతం ఓటు నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. 97వ బూతుల 1198 ఓట్లు ఉండగా 726 ఓట్లు పోలయ్యాయి. 98వ బూతులో 768 ఓట్లు ఉండగా 420ఓట్లు పోలయ్యాయి. 99వ బూతులో 1161ఓట్లు ఉండగా 644 ఓట్లు పోలయ్యాయి. 100వ బూతులో 1185ఓటు ఉండగా 570 ఓట్లు పోలయ్యాయి. 101వ బూతులో 1133 ఓట్లు ఉండగా 646 ఓట్లు పోలయ్యాయి. 102వ బూతులో 846 ఓటు ఉండగా 393 ఓట్లు పోలయ్యాయి. 103వ బూతులో 784 ఓట్లకు గాను 442ఓట్లు పోలయ్యాయి. 104వ బూతులో 798ఓట్లకు గాను 508 ఓట్లు పోలయ్యాయి. 105వబూతులో 547ఓట్లకు గాను 448ఓట్లు పోలయ్యాయి. 106వ బూతులో 980 ఓట్లకు గాను 568 ఓట్లు పోలయ్యాయి. 107వబూతులో 897 ఓట్లకు గాను 381 ఓట్లు పోలయ్యాయి. 108వ బూతులో 1076 ఓట్లకు గాను 524ఓట్లు పోలయ్యాయి. 109వ బూతులో 1062ఓట్లకు గాను 732 ఓట్లు పోలయ్యాయి. 11వబూతులో 870ఓట్లకు గాను 624ఓట్లు పోలయ్యాయి. ఈ విధంగా పోలయ్యాయని ఎన్నికల అధికారులు తెలిపారు.

# సెల్ఫీ వీడియో తీసిన ఓటర్‌పై కేసు

నడిగూడెం, నవంబర్ 30 (ప్రభాతవార్త

మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకుంటూ సెల్ఫీ వీడియో తీసిన ఓటర్‌పై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. సెల్ఫీ వీడియో తీసి వాట్సప్ స్టేటస్ పెట్టడంతో ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు పంపుతామన్నారు. పోలింగ్ బూత్‌లలోకి సెల్‌ఫోన్ నిషేదం ఉన్నప్పటికీ ఉల్లంఘించినందుకు గాను కేసు నమోదు చేశామన్నారు.

## చౌటుప్పల్‌లో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప_ంగా మొత్తం 62869 మంది ఓట్లకు గాను మహిళలు 31362, పురుషులు 31506, ఒక్క ఓటు ఇతరులు ఉండగా మొత్తం 58453 మంది ఓట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 29296, మహిళలు 29157 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 92.98 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు 72 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు సందర్శించారు. చౌటుప్పల్‌లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డిరాజు -సంధ్య దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి తూప్రాన్‌పేటలో, జెడ్పీటిచి చిలుకూరి ప్రభార్‌రెడ్డి దండుమల్కాపురం గ్రామాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మేళ్ళచెరువు మండలంలో ప్రశాంతంగా పోలింగ్

మేళ్ళచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త





మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కప్పల కుంటతండాలో ఈవీఎం 10నిమిషాలు మొరాయించగా దాని స్థానంలో మరొకటి ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సభ్యులు, హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పోలింగ్ కేంద్రాలను, ఓటింగ్ తీరును పరిశీలించారు. మండలంలోని పలు గ్రా మాల్లో ఓటర్లతో మాట్లాడారు. వృద్ధులకు, వికలాంగులకు మూడుచక్రాల సైకిళ్ల సౌకర ్యం ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో ఓటర్లు క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కును ఉపయోగించు కున్నారు. మొత్తంమీద మండలంలో ఎన్నికల హడావుడి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## చింతలపాలెం మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

చింతలపాలెం నవంబర్ 30 ప్రభాతవార్త

చింతలపాలెం మండలంలో తెలంగాణ సార్వ త్రిక ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకుపోలింగ్ నిర్వహించారు. ఉదయం మందకొడిగా మొదలైన పోలింగ్ కొంత సమయం తర్వాత పోలింగ్ ఊపందుకుంది. వృద్ధులు, వికలాంగులు సైతం ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలకేంద్రంలో మొత్తం 36 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకోగా మొట్టమొదటగా ఓటు వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. చింతలపాలెం మండలంలో 90.26 శాతంగా పోలింగ్ నమోదైంది. ఇందులో అత్యధికంగా పీక్లానాయక్‌తండా గ్రామంలో 95.92శాతంగాను, అత్యల్పంగా దొండపాడు గ్రామంలో 85.11 శాతంగాను పోలింగ్ నమోదైంది. అక్కడక్కడ చెదురుముదురు స్వల్ప ఘటనలు జరిగినప్పటికీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలవ్యాప్తంగా 26,012 ఓటర్లు ఉండగా 23,480 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు.



# హుజుర్‌నగర్‌లో ప్రశాంతంగా ఎన్నికలు







హుజుర్‌నగర్ (గరిడేపల్లి) నవంబర్ 30 ప్రభాతవార్త

హుజుర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గం లోని 7మండలాల్లో మొత్తం 247592 ఓట్లు ఉండగా 213702 ఓట్లు పోలయ్యాయి 86.31శాతం నమోదయ్యి ంది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలో ఉండటంతో ఆరుగంటల వరకు పోలింగ్ కొనసాగింది. హుజుర్‌నగర్‌లో వివిఎం పోలింగ్ కేంద్రానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గులాబి కండువతో వెళ్లడంతో అక్కడ ఉన్న ఒక పోలీస్ అధికారి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కొద్దిసేపు అధికారులతో బిఆర్ఎస్ శ్రేణులు అధికారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్వగ్రామ మైన మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడులో తన ఓటు హక్కును వినియోగించుకోగా, బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి నేరేడుచర్లలో ఓటు హక్కు వినియోగించు కున్నారు. నియోజక వర్గంలోని గరిడేపల్లి మండలంలో వెలిదండ, గడ్డిపల్లి, తాళ్ల మొల్కాపురం గ్రామాల్లో స్వల్ప సంఘటనలు మినహా మిగిలిన మండలాలైన హుజుర్‌నగర్, మఠంపల్లి, చింతలపాలెం, మేళ్లచెర్వు, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇతర ప్రాంతాల్లో ఉన్న యువకులు, మహిళలు, వృద్దులు సైతం తమ గ్రామాల్లోకి చేరుకుని ఓటు హక్కు వినియోగించు కున్నారు. హుజుర్‌నగర్ రెడ్డి బజారులోని పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్ సౌకర్యం లేకపోవడంతో దివ్యాంగులు ఇబ్బంది పడ్డారు. కీతవారిగూడెం లో ఈవిఎంల వరుస క్రమం సక్రమంగా పెట్టలేదని పోలింగ్ అధికారులపై పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక_ం చేశారు. మేళ్లచెర్వు మండలంలోని కప్పలకుంట తండ గ్రామంలో 10నిమిషాలు ఈవిఎం మొరా యించడంతో పో లింగ్ ఆలస్యంగా ప్రారంభ మైంది. పాలకవీడు మండలంలో 20745 మంది ఓటర్లు ఉండగా 18507 పోల య్యాయి. పోలింగ్ 86.31 శాతంగా నమోదు అయ్యింది. నేరేడుచర్ల మండలంలో35022 ఓట్లు ఉండగా 28619ఓట్లు పోలయ్యాయి 81.72 శాతం నమోదు అయ్యింది. మేళ్లచెర్వులో 33312 ఓట్లు ఉండగా 27379 ఓట్లు పోలయ్యాయి. 85,57శాతం నమోదయ్యింది. మఠంపల్లి మండలంలో 36868 ఓట్లు ఉండగా 31829 ఓట్లు పోలయ్యాయి. 89.12శాతం నమో దయ్యింది. గరిడేపల్లి మండలంలో 45632 ఓట్లు ఉండగా 39576 ఓట్లు పోలయ్యాయి. 86.73శాతం నమోదయి ్యంది. హుజుర్‌నగర్‌లో 50001 ఓట్లు ఉండగా 42206 ఓట్లు పోలయ్యాయి. 84.41 శాతం నమోదయ్యాయి. చింతలపాలెం మండలంలో 26012 ఓట్లు ఉండగా 23480 పోలయ్యాయి 90.27శాతం నమోదయ్యింది.

# బీబీనగర్ మండలంలో ప్రశాతంగా ముగిసిన పోలింగ్







బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త

భువనగిరి నియొజవకర్గ ఎన్నికల్లో భాగంగా బీబీనగర్ మండలంలో గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం పొంద్దు పోయేంత వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. మండలంలో 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏ పోలింగ్ కేంద్రాల్లో కూడా ఈవిఎంలు మొరా యించలేదు. కొంత ఆలస్యంగా ప్రారంభమై ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండానే పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల పోలింగ్ కేంద్రాలైన 116,118,119 బూతుల వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. అలాగే బీబీనగర్ మండల కేంద్రంలోని పోలింగ్ బూతు నెం. 141లో సాయంత్రం వరకు ఓటర్లు క్యూలైన్‌లో ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి ఎన్నికల్లో యువతతో పాటు ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ ఎన్నికల్లో అధిక శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో గ్రామాలకు చేరుకున్నారు. ఉదయం నుంచి వరంగల్-హైద్రాబాద్ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున వాహనాల రద్దీ నెలకొంది. గూడూరు టోల్‌ప్లాజా వద్ద కిలో మీటర్ల మేర వాహనాల రద్దీ నెలకొంది. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. గూడూరు గ్రామంలో బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాడు. రంగాపురంలో బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. వెంకిర్యాల గ్రామంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి. శ్యామ్‌సుందర్‌రావు, రాయరావ ్రపేటలో ఎంపిపి యర్కల సుధాకరర్‌గౌడ్, బీబీనగర్‌లో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, అన్నంపట్లలో రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, నెమరుగొమ్ముల గ్రామంలో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## సాయి సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, దీపారాధనలు, పంచా మృతాభిషేకము లు, హారతులు, కార్తీక దామోదర అర్చనలు, పల్లకీసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానికంగా అన్ని దేవాలయాల్లో కార్తీక మాసోత్స వాలు, దామోదర అ ర్చనలు, ఆకాశదీపోత్స వములు, దీపారాధనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుం జయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు అధికసంఖ్య లో భక్తులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్







**-భువనగిరిలో 85 శాతం**
**-ఆలేరులో 80 శాతం పోలింగ్ నమోదు**
**-రెండు నియోజకవర్గాల్లో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గ**

__భువనగిరి ప్రభాతవార్త:__ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఆలేరు నియోజకవర్గంలోని కొలనుపాకలో పోలింగ్ బూత్‌లోకి వెళ్లడానికి ప్రయత్నించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత భర్త మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ వర్గీయులు అడ్డుకోవడంతో జరిగిన ఘర్షణ మరో రెండు చోట్ల జరిగిన స్వల్ప సంఘటనలు జరిగాయి. భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో ఈవీఎం కొద్దిసేపు మురాయించింది. బస్వాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వారు తమకు రూ.2500 బదులుగా రూ.1000 మాత్రమే ఇచ్చారని మహిళలు అధికార పార్టీ నాయకులను నిలదీసి ఆందోళన చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల ఆయన స్వగ్రామమైన మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో బహిరంగంగా ఓటును వినియోగించుకుంటూ తీసిన ఫోటో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడాని రామకృష్ణారెడ్డిపై ఎన్నికల అధికారికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఇటువంటి స్వల్ప సంఘటన మినహా నియోజకవర్గంలో అంతా సజావుగా తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం ఐదు గంటల వరకు భువనగిరి నియోజకవర్గంలో 83.4 శాతం నమోదు కాగా ఓటు వేయడానికి క్యూ లైన్‌లో ఉన్న ఓటర్లు మరో ఐదు శాతం వరకు ఉండడంతో చివరి వరకు 85శాతం ఓటింగ్ పోలింగ్ పెరిగినట్లుగా అధికారులు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే వరకు 80 శాతం పెరిగింది. ఈ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ రెండు నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల సరళి పరిశీలిస్తే ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గ చూప్తునట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు యువత ఉద్యోగులు, మహిళలు అధికార పార్టీ వ్యతిరేకంగా ఓటు వేసినట్లుగా భావిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటర్లు చుక్కలు చూపించే అవకాశాలున్నాయి అని కానంరగెస్ నాయకులు భావిస్తుండగా విజయం సాధించి తీరుతాం కాంగ్రెస్ నాయకులు కలలు పగటి కలలుగానే మిగతాయని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డంకా భజాయించి చెప్తున్నారు. భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి తన ఓటును ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూర్ మండలం కదిరేనిగూడెం తన సొంత గ్రామంలో వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత గ్రామమైన వలిగొండ మండల కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వేయించుకున్నారు. బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి తన ఓటు హక్కును గూడూరు గ్రామంలో వినియోగించుకున్నారు. సీపీఎం పార్టీ అభ్యర్థి కొండ మడుగు నరసింహా తన సొంత గ్రామం కొండమడుగులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదనపు కలెక్టర్ భాస్కరరావు కుటుంబ సమేతంగా రాయగిరి పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ భోనగిరి నియోజకవర్గంలో మధ్యాహ్నం 12 గంటల వరకు మందకొడిగాను సాగింది. మధ్యాహ్నం రెండు తర్వాత పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. 3 గంటల తర్వాత ఓటర్లు ఓటరు నియోజకవర్గం కేంద్రాల వద్దకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి నిల్చున్నారు. కొత్త ఓటర్లు యువత ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపారు. పోలింగ్ సమయం సాయంత్రం 5 తర్వాత కూడా కేంద్రాల వద్ద ఓటర్లు బారు తీరున్నారు. శతాధిక వృద్ధులు, అంగ వైకల్యులు ఆటోలలో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సాంకేతిక సమస్య ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

# 144 సెక్షన్ ఉల్లంగించారని ప్రజలపై సిఆర్‌పిఎఫ్ పోలీసుల దాడి

**దాడిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు లాఠీ దెబ్బలు**
**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్‌కు దెబ్బలు**
**బాష అర్థం కాక సిఆర్‌పిఎఫ్ పోలీసుల దాడి, సర్ది చెప్పిన ఎసిపి శివరాం రెడ్డి**

__మోటకొండూర్ ప్రభాతవార్త:__ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా గురువారం మోటకొండూరు మండలంలోని వర్టూర్, మాటూర్ గ్రామాలలో సీఆర్‌పీఎఫ్ బళగాలు 144 సెక్షన్ ఉల్లంఘించి పోలింగ్ స్టేషన్‌కు అతి సమీపంలో ప్రచారం నిర్వహిస్తున్నారని, ప్రజలపై దాడి చేసి గాయపర్చారు. దాడిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, రామదాసు గౌడ్ ఇద్దరు కుమారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోర శ్రీనివాస్ రెడ్డిలతో పాటు మరికొందరిపై సిఆర్‌పిఎఫ్ పోలీసులు లాఠీ జలిపించారు. మాటూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై కూడా దాడి చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది గీసిన సున్నం గీతల వెలుపల ఉన్నప్పటికీ



సీఆర్‌పిఎఫ్ పోలీసులు అత్యుత్సహంతో అకారణంగా దాడి చేశారని, దాడికి నిరసనగా వర్టూర్‌లో పోలింగ్‌ను నిలుపుదల చేసి నిరసన తెలిపారు. అనంతరం మోటకొండూర్ ఎస్ఐ తేజం రెడ్డి, యాదగిరిగుట్ట ఎసిపి శివరాంరెడ్డి, తమ బలగాలతో వచ్చి ప్రజలపై సిఆర్‌పిఎఫ్ పోలీసులకు తెలుగు బాష అర్థం కాక పోరపాటున లాఠీ చార్జి చేశారని సర్దిచెప్పి ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

__అడ్డగూడూరు ప్రభాతవార్త:__ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. 5 గంటల వరకే క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతించారు. పలుచోట్ల పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లు బారులు తీరారు. మండల పరిధిలో మొత్తం 22631 మంది ఓటర్లు ఉన్నారు. 20036 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం పోలింగ్ 88.58 శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు ధర్మారం గ్రామంఓల తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. చౌళ్ళరామారం, అడ్డగూడూరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటింగ్ శాతం, ఎన్నికల సరళిని పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# ఓటేసే దగ్గర కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య స్వల్ప తోపులాట

__శాలిగౌరారం 30 ప్రభాతవార్త__



నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెం పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య స్వల్ప తోపులాట జరిగింది. దీనికి కారణం బిఆర్ఎస్ వారు పోలింగ్ బూత్‌లో డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. దీంతో వారి మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. అదేవిధంగా ఇంకా పోలింగ్ బూత్‌ల్లో ఏజెంట్లు మారడం కూడా దీనికి కారణమని తెలిపారు. దీంతో అక్కడున్న సిబ్బంది అలర్ట్ అయి ఇరువర్గాలని పంపించేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

__తిరుమలగిరి 30 ప్రభాతవార్త__





తుంగతుర్తి నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్, బిజెపి పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్ అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య దంపతులు నాగారం మండలం నాగారం గ్రామంలో వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ దంపతులు తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేశారు.

# మోటకొండూరు మండలంలో పోలింగు

__మోటకొండూరు ప్రభాతవార్త:__ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని 18 గ్రామపంచాయతీలో 29 భూతులలో గురువారం పోలింగ్ మండలంలోని కొన్ని గ్రామాలలో ఓటర్లు ఆలస్యంగా రావటంతో సాయంత్రం 5 గంటలు దాటినప్పటికీ పోలింగు కొనసాగడం గమనార్హం. మండలంలో మొత్తం మహిళలు, యువత ఎక్కువ మొత్తంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. గెలుపు ఓటములు యువత ఓట్లపైనే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

**-ఈవిఎం మోరయింపు**

మోటకొండూరు మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 211 ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఈవిఎం ఓటు వేసే బటన్ మొరాయించడంతో ఓటర్లకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. అధికారులు అప్రమత్తమై సెట్ చేయడంతో ఎదావిదిగా పోలింగ్ కొనసాగింది.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికలు మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమై పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ఆయా గ్రామాల్లో కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

మునగాల, ప్రభాతవార్త :



మునగాల మండలంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల గురువారం మండలం వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసాయి. మునగాల మండలంలో 22 గ్రామపంచాయతీలు నిర్వహించిన ఎన్నికలు సజావుగా ప్రశాంతం నిర్వహించే విధంగా ఎస్సై లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఎన్నికల నిర్వహణ సాగింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా బూత్‌ల వద్దకు వచ్చి ఓటు వేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలలో బందోబస్తు నిర్వహించి పెట్రోలింగ్ వాహనాన్ని తిప్పుతూ ఎలాంటి ఘర్షణ వాతావరణానికి తావుఇవ్వకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

## మునగాల మండలంలో 86 శాతం ఓట్లు నమోదు


మునగాల, ప్రభాతవార్త :



మునగాల మండలంలో నిర్వహించిన ఎన్నికల్లో 86 శాతం నమోదైనట్లు ఏఆర్వో ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మునగాల మండలంలో 22 గ్రామపంచాయతీలకు 35,837 మంది ఓటర్లు ఉండగా అందులో 31,142 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా 86 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లో ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈవీఎంలు పలు చోట్ల మొరాయించినప్పటికి సత్వరమే చర్యలు చేపట్టి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు.

## ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాలువలో జారిపడి వ్యక్తి మృతి

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న సాగర్ ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన ఎండి.సర్వరాజ్ అలీ(43) ఆయన భార్య షహనాజ్ వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. దీంతో ఉద్యోగరీత్యా మునగాల మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామంలో ఇల్లు కిరాయి తీసుకొని నివాసం ఉంటున్నారు. భర్త సర్వరాజు అలీ తమ కుమార్తె ఆసిమాను సాగర్ ఎడమ కాలువలో స్నానం చేసి వస్తామని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కుమార్తెను మెట్లపై కూర్చోబెట్టి సర్వరాజ్ కాలువలోకి దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలువలో జారిపడ్డాడు. అదే సమీపంలో చేపలు పట్టేందుకు వచ్చిన యువకులు గమనించి సర్వరాజ్‌ను రక్షించేందుకు తమ దగ్గర ఉన్న ఇసురువల వేశారు. వలలో చిక్కిన సర్వరాజు అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## పోలింగ్ సరళి పరిశీలించిన ఎస్పీ రాహుల్‌హెగ్డే

సూర్యాపేటక్రైం, నవంబర్ 30, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నగర్, చింతలచెరువుల, రాజీవ్‌నగర్, బర్లపెంటబజారులలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, పోలింగ్ సరళిని గురువారం పరిశీలించడం జరిగింది. ఎస్పీ వెంట డీఎస్పీ నాగభూషణం, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఉన్నారు.

## ఆలేరులో ప్రశాంతంగా పోలింగ్

ఆలేరు, నవంబర్ 30, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలో స్వల్ప సంఘటనలు మినహా గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పకడ్బంది చర్యలు చేపట్టడంతో అంతా సజావుగా సాగిపోయింది కొన్ని బూతుల్లో ఈవీఎంలు మొరాయింపు మినహా పోలింగ్ ప్రక్రియ అంతాకూడా ప్రశాంతంగా ముగిసింది. ఉత్సాహంగా తరలివచ్చిన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చాయి. యువత, మధ్య వయసులు, వృద్ధులు ఈసారి ఉత్సాహంగా కన్పించారు. వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల కమిషన్ వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. కొందరు వృద్ధ ఓటర్లను ఎన్నికల సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చారు. యువ ఓటర్లు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఎక్కువ పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చాయి. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు.

### కొన్ని బూతుల్లో ఈవీఎం మొరాయింపు

నియోజకవర్గంలో 309 బూత్లు ఉన్నాయి. ఇందులో మొట కొండూరు(211) బహదూర్‌పేట(208) బూతుల్లో ఈవీఎంల బ్యాటరీల డిస్చార్జి కావడంతో కొంత సేపు పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది తుర్కపల్లి మండలం దర్మారంలో ఓటు వేసిన క్రమంలో ఈవీఎం నుంచి బీప్ మనే అబ్బం రాకపోవడంతో ఓటర్లు అభ్యంతరం తెలిపారు. గంటపాటు పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం సాంకేతిక సిబ్బంది వచ్చి సరిచేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

పెన్‌పహాడ్, నవంబర్ 30, ప్రభాతవార్త:



తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో గురువారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది మండలంలో 29 గ్రామపంచాయితీలకు గాను మొత్తం 33, 297 మంది ఓటర్లకు పురుషులు 16,400 మంది, మహిళలు 16,895 మంది ఇతరులు ఇరువురు ఓటర్లు ఉండగా ఏర్పాటు చేసిన 40 పోలింగ్ బూతుల్లో 40 ఈవిఎంలల్లో 14081 పురుషులు, 14708 మహిళలు మొత్తం 28789 మంది ఓటు హక్కును వినియోగించకోగా మండలంలో 86.46 శాతం పోలింగ్ నమోదైనట్లు మండల తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు గ్రామపంచాయితీ కార్యదర్శులు బిఎల్వోలు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు

మోతె, నవంబర్ 30, ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికలు గురువారం మండలంలో ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుంచే ఓటేసేందుకు ఓటర్లు బారులు తీరారు. యువతి, యువకులు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి ఓటింగ్ సరళి తెలుసుకున్నారు. వృద్ధులను, వికలాంగులను ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించారు. ఓటేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి ఓటర్లు గ్రామాలకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఓటింగ్‌లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాను హ్యాట్రిక్ సాధించడం ఖాయం : గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి 30 ప్రభాతవార్త




తాను ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి హ్యాట్రిక్ సాధించి అసెంబ్లీలో అడుగుపెడతాననే నమ్మకం ధీమా తనకుందని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఫాతిమా స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న ప్రధాన ఆయుధం ఓటు హక్కు అని అది వజ్రాయుధం లాంటిదని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్‌తో పాటు మెజార్టీ అభ్యర్థులంతా విజయం సాధించడం ఖాయమని పేర్కోన్నారు. మూడోసారి ముఖ్యమంత్రితో పాటు తాను కూడా శాసనసభలో అడుగు పెట్టనున్నట్లు తెలిపారు. తాను చేసిన నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఈ ప్రాంత ప్రజలు తనకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.











# ప్రశాంతంగా పోలింగ్

# ప్రశాంతంగా పోలింగ్











## మండలంలో 91.92 శాతం పోలింగ్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలంలో గురువారం నిర్వహించిన పోలింగ్ 91.92 శాతం నమోదు అయ్యింది. మండలంలో 34 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం ఓట్లు 24654 కాగా 22669 ఓట్లు పోలయ్యాయి అని అధికారులు వివరించారు.

## తుర్కపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

తుర్కపల్లి ప్రభాతవార్త:





తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో 1884 ఓట్లకు గాను 1754 ఓట్లు పోలుకాగా 92.6 శాతం ఓట్లు శాతం నమోదయ్యాయి. మండలంలోని వాసాలమరి గ్రామంలో 1376 ఓట్ల గాను 1257 ఓట్లు నమోదు కాగా 91.35శాతం ఓట్లు నమోదు అయ్యాయి. మండలంలో పురుషుల ఓట్ల కన్నా మహిళలు అధికంగా ఓట్ల హక్కును సద్వినియోగం చేసుకున్నారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆలేరు నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి పడాల శ్రీనివాస్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ బూత్ సెంటర్‌లో తేనెటీగల దాడి

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూర్ మండలం దాచారం గ్రామ పోలింగ్ బూత్ సెంటర్ ప్రాంతంలో తేనెటీగలు దాడి చేయడంతో పరుగులు తీసని ఓటర్లు తేనెటీగ దాడిలో ఒక వృద్ధురాలికి సూరారం బాల నరసమ్మకు గాయాలయ్యాయి. దాచారం పిఎస్‌సి సెంటర్‌లో ప్రథమ చికిత్స నిర్వహించారు.

## కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

### -మార్పు కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు
### -మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు

రాజాపేట ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల సరళి చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల మార్పు కోరుకుంటున్నారని, నియంత పాలనకు, కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు వజ్రాయుధమైన ఓటును వినియోగించుకుంటున్నట్లు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. గురువారం రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలో తన ఓటును వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, కుటుంబ పాలనే కొనసాగిందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నిశ్శబ్ద విప్లవం కొనసాగిందని మోత్కుపల్లి చెప్పారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ కొట్టుకుపోనుందని ఆయన జోస్యం చెప్పారు.



## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట మండలంలో అక్కడ అక్కడ చెదురు మోదురు సంఘటనలు తప్ప మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం తెల్లవారుజామున నుంచి అన్ని పోలింగ్ కేంద్రాలలో మహిళలు, వృద్ధులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన క్యూలైన్‌లో నిలబడి తమ యొక్క ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వగ్రామం వంగపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా తన సొంత గ్రామం సైదాపురంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.



## రాజాపేట మండలంలో ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని పలు గ్రామాలలో గురువారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు స్వగ్రామమైన పారుపల్లి గ్రామంలో ఓటు వేయగా, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్ సొంత గ్రామమైన పారుపల్లిలో ఓటు వేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ పారుపల్లిలో ఓటు వేయగా, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థులైన లాయర్ పెంట రమేష్ రాజాపేటలో ఓటు వేయగా నుమ శివకుమార్, కొలిపాక బాలరాజు నమిలలో ఓటు వేయగా, భూక్య గణేష్ నాయక్ పుట్టగూడెం గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి రేణిగుంటలో, ఆర్యాలగాల్ రెడ్డి చల్లూరులో, గొల్లపల్లి రామ్ రెడ్డి జాల గ్రామంలో ఓటు వేశారు. ఓటు సరళి పోలింగ్ విధానాన్ని పరిశీలించుకునేందుకు పలువురు అభ్యర్థులు గ్రామాలలో పర్యటించారు.

## రెండు ఈవీఎంలతో స్వతంత్ర అభ్యర్థులకు లాభం

### -ప్రధాన అభ్యర్థులకు నష్టం

రాజాపేట ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో 21 మంది పోటీలో ఉండగా గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా పలువురు ఓటర్లు తమ అభిప్రాయాన్ని చెప్పారు. 21 మంది పోటీ ఉండగా రెండు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. మొదటి ఈవెంలో ప్రధాన పార్టీలు వరుసగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ఉండగా రెండవ ఈవీఎంలో మొదటి మూడు స్థానాలలో స్వతంత్ర అభ్యర్థులు గుజ్జుల రామచంద్రారెడ్డి గన్న కిసాన్ గుర్తు, గున్న శ్రీదేవి బీరువా గుర్తు, జెల్లి శ్రీకాంత్ కత్తెర గుర్తులు ఉండగా కొందరు ఓటర్లు అయోమయానికి గురై మొదటి ఈవీఎంకు బదులు రెండవ ఈవీఎంలో ఓట్లు వేసినట్లు కొందరు చెప్పారు. దీంతో సదరు స్వతంత్ర అభ్యర్థులకు ఓట్లు పెరిగే అవకాశాలున్నాయి.

## ఐలన్న గెలుపు కోసం వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో గురువారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథపురం సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజనన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామల భాస్కర్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చెన్నై నుంచి వచ్చి ఓటేసిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి నాళ్ల సాయికిరణ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రానికి చెందిన నాళ్ల సాయికిరణ్ గురువారం ఆలేరు అసెంబ్లీ ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారిగా ఆయన ఓటు వేసినట్లు చెప్పారు. నాళ్ల సాయికిరణ్‌తో పాటు తల్లిదండ్రులు నాళ్ల శ్రీనివాసులు అంజలి ఇతర కుటుంబ సభ్యులు కూడా ఓటు వేశారు. ఓటు అనేది వజ్రాయుధమని, ఓటు వేయడం ద్వారా నిజమైన నాయకుడిని ఎన్నుకోవచ్చునని నాళ్ల సాయికిరణ్ చెప్పారు. చెన్నైలో తాను సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు, సొంత గ్రామంలో ఓటు వేయడం ఎంతో సంతోషంగా గర్వంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం ఉంటుందని అన్నారు. కేవలం ఓటు వేయడానికి చెన్నై నుంచి రావడం పట్ల రాజాపేట నాయకులు, ప్రజలు, ఆర్యవైశ్య సంఘ పెద్దలు సాయికిరణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## మోత్కూరులో 84.89 శాతం పోలింగ్ నమోదు

మోత్కూరు ప్రభాతవార్త:



అసెంబ్లీలో ఎన్నికల్లో భాగంగా మోత్కూర్ మండలంలో గురువారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఉదయం 7 నుండే ఓటర్లు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇబ్బందులు పడకుండా ఎన్నికల అధికారులు విల్ చైర్లను ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటల సమయంలో మోత్కూర్ ఉన్నత పాఠశాలలో, కొండగడప, పాటిమట్ల, దాచారం గ్రామంలో ఈవీఎంలు మొరాయించాయి. దీంతో అధికారులు స్పందించి వాటిని సరి చేశారు. మహిళలు, యువకులు ఓటు వేయడానికి ఆసక్తి చూపించారు. నూతనంగా ఓటు హక్కును పొందినవారు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పాటు మండలంలో కూడా తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రం బుజిలాపురంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్యన ఘర్షణ చోటు చేసుకోవడంతో పోలీసులు ఇరువర్గాలను చదరగొట్టారు. మోత్కూర్ మండలంలో మొత్తం 26వేల 953 ఓట్లగాను 22వేల 881 ఓట్లు పోలవగా 84.89శాతం పోలింగ్ నమోదయింది. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల అధికారులు పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను సూర్యాపేటలోని స్ట్రాంగ్ రూములకు తరలించారు.

## ఓటు హక్కును ఉపయోగించుకున్న ప్రముఖులు

*చిట్యాల,నవంబర్ 30, ప్రభాతవార్త:*






చిట్యాల మున్సిపాలిటీలో ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఓటు వేసిన వారిలో బిఎల్ఎఫ్ పార్టీ అభ్యర్థి నూనె వెంకట స్వామి, ఖమ్మం జిల్లా జడ్జి జావీద్ తదితరులు ఉన్నారు. ఓటింగ్ సరళిని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**–కోదాడలో 77.41 శాతం పోలింగ్ నమోదు**

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



కోదాడ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. చిన్న చిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్‌లలో నిలబడ్డవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. కోదాడలో 77.41 శాతం పోలింగ్ నమోదయింది. ఎన్నికల అధికారులు ఉదయం నుండి ప్రతి 2 గంటలకు ఒకసారి పోలింగ్ రిపోర్టును అందజేశారు. ఉదయం 9 గంటలకు 10.76 శాతం, 11 గంటలకు 21.7 శాతం, 1 గంటలకు 38.3 శాతం, 3 గంటలకు 59.13 శాతం కాగా సాయంత్రం 5 గంటల వరకు 77.41 శాతంగా నమోదయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 34 మంది ఎమ్మెల్యే బరిలో నిలవగా, 2,37,289 ఓటర్లలో 77.41 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు పహర నిర్వహించి ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## మండలంలో ప్రశాంతంగా పోలింగ్

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు మండలంలో చిన్న చిన్న సంఘటన మినహా ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని గణపవరం గ్రామంలో స్వల్ప వివాదాలు చోటు చేసుకున్నప్పటికీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. మండలంలో 77 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం సాయంత్రం ఐదు గంటలకు ముగిసినప్పటికీ గణపవరం చిమిరియాల మంగళ్ తండా తదితర గ్రామాలలో ఆలస్యంగా ముగిసింది. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు టూమాటి వరప్రసాద్ రెడ్డి మొదటగా తమ ఓటు హక్కును వేయించుకున్నారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో అత్యధికంగా 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.




# ప్రశాంతంగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

**... సాయంత్రం 5గంటల వరకు ఓటింగ్ ముగిసేసరికి 74.49 శాతం నమోదు**

**...5గంటలలోపు క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించిన అధికారులు**

**....భారీగా పోలింగ్ కేంద్రాలముందు బారుతీరిన ఓటర్లు**

*దేవరకొండ,30నవంబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 5గంటలకు ముగిసింది. క్యూలైన్‌లలో ఉన్న ఓటర్లకు మాత్రమే ఓటు వేసేందుకు అనుమతి నిస్తామని అధికారులు ముందస్తుగానే తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉత్సాహం చూపారు. దేవరకొండ పట్టణంలో మాత్రం పలు పోలింగ్ బూత్‌లలో ఓట్లు వేయడంలో ఓటర్లు నిర్లక్ష్యం వహించినట్లు కనిపించి ,ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చి చివరి గంటలో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలముందు బారులు తీరారు. దేవరకొండ పట్టణంతో పాటు గ్రామాలలో ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరగా, ఆ తరువాత సాయంత్రం 4గంటల వరకు అదే పరిస్థితి కనిపించడంతో ఓటర్లు ఓటు వినియోగించుకోవడానికి రాత్రి 9గంటల



సమయం కానున్నది. నియోజకవర్గ వ్యాప్తంగా 2,51,622 ఓటర్లు ఉండగా, సాయంత్రం 5గంటల వరకు 1,87,432 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ పూర్తి స్థాయిలో ముగిశాకనే రాత్రికి ఈవిఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు చెప్పవచ్చు. దీంతో ప్రజల నిర్ణయం ఎంటి అనేది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎవరివైపు నిలబడ్డారో అనేది డిసెంబర్ 3న చేపట్టే కౌంటింగ్‌లో తేలనుంది. ఈ పోలింగ్ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరాలలో ఉండే ప్రజలు గ్రామాలకు చేరడంతో పండుగ వాతావరణంగా గ్రామాలు మారాయి.

# కట్టంగూర్ మండలంలో ప్రశాంతంగా పోలింగ్




## మండలంలో 88.52శాతంగా నమోదు

*కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండలంలో మొత్తం ఓటర్లు సంఖ్య: 36,642 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 18361 ఓటర్లకుగాను 16337 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మహిళా ఓటర్లు 18,281కి గాను 16102 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలవ్యాప్తంగా మొత్తము 36,642 ఓట్లకుగాను 32,439 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కట్టంగూరు మండల వ్యాప్తంగా పోలింగ్ 88.52% శాతం నమోదు అయినట్లు మండల ఎన్నికల అధికారులు తెలిపారు. పిట్టంపల్లిలోని రెండు బూతులలో 1463ఓట్లకు గాను 1391ఓట్లు పోలవ్వగా, ఇస్మాయిల్‌పల్లిలోని బూత్‌లో 973 ఓట్లుకు గాను 893ఓట్లు, పామన్‌గుండ్లలోని 939ఓట్లకు గాను 884ఓట్లు, ఎరసానిగూడెంలోని బూత్‌లో 1036ఓట్లకు గాను 903మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా పరడలోని రెండు బూతులలో 1965ఓట్లకు గాను 1747ఓట్లు పోలింగ్ కాగా, ఈదులూరులోని మూడు బూతులలో కలిపి 2960ఓట్లకు గాను 2421 ఓట్లు పోలవ్వగా,నారగూడెంలోని బూతులో 1111ఓట్లకు గాను 993 ఓట్లు, పందెనపల్లిలోని ఒకే ఒక్క బూతులో 837ఓట్లకు 733 ఓట్లు,కురుమర్తిలోని రెండు బూతులలో 1938ఓట్లుకు గాను 1774ఓట్లు పోలయ్యాయి. మునుకుంట్లలోని రెండు బూతులలో 2054ఓట్లకు గాను 1765 ఓట్లు పోలవ్వగా, కలిమెరలోని రెండు బూతులలో 1412ఓట్లకు గాను 1284ఓట్లు, దుగినవెల్లిలోని రెండు బూతులలో 1709ఓట్లకుగాను 1417ఓట్లు పోలైనాయి. ముత్యాలమ్మగూడెంలోని రెండు బూతులలో కలిపి 1807ఓట్లకు గాను 1584ఓట్లు పోలైనాయి. అదేవిధంగా మండలకేంద్రంలోని 6బూతులలో కలిపి మొత్తం ఓట్లు 5603ఓట్లకు గాను 4935ఓట్లు పోలయ్యాయి. బొల్లేపల్లిలోని రెండు బూతులలో 2048ఓట్లకుగాను 1835ఓట్లు పోలవ్వగా,మల్లారంలోని ఒకే ఒక్క బూతులో 520ఓట్లకు 464ఓట్లు పోలుకాగా,రామచంద్రాపురంలోని బూతులో 691ఓట్లకుగాను 640 ఓట్లు పోలైనాయి. మేజర్ గ్రామపంచాయతీ అయిన అయిటిపాములలోని నాలుగు బూతులలో కలిపి 3691ఓట్లకుగాను 3242ఓట్లు పోలుకాగా,రసూల్‌గూడెంలోని బూతులో 951ఓట్లకు గాను 829ఓట్లు పోలుకాగా, చెర్వుఅన్నారంలోని రెండు బూతులలో 1980ఓట్లకు గాను 1818ఓట్లు పోలుకాగా, గార్లబాయి గూడెంలోని బూతులో 954ఓట్లకు గాను 887ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని దుగినెవెల్లిలో తొలుత ఈవిఎం కొద్దిగా సేపు మొరాయించడంతో దాదాపు ఒకగంట సేపు పోలింగ్ ఆలస్యమైంది.మండలవ్యాప్తంగా భారీగా పోలింగ్ నమోదు కావడంతో ఏపార్టీకి నష్టం జరుగనుందో అన్న చర్చ జరుగుతోంది. మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళిని నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్‌లు వేర్వేరుగా పరిశీలించారు. మండలంలోని పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలకేంద్రకమైన కట్టంగూర్‌లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య తన ఓటు హక్కును వినియోగించుకోగా, జడ్పీటిసి తరాల బలరామ్ ముత్యాలమ్మ గూడెంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.అదేవిధంగా మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి, పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులు, కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్‌లు తమ ఓటుహక్కును కట్టంగూర్‌లో వినియోగించుకున్నారు. అదేవిధంగా నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరి సింహ తన ఓటుహక్కును కట్టంగూర్‌లో వినియోగించుకోగా, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు తన ఓటుహక్కును మండలంలోని రసూల్‌గూడెంలో వినియోగించుకున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్,కాంగ్రెస్‌పార్టీ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పెద్ది సుక్కయ్యగౌడ్‌లు తమ గ్రామాలైన దుగినవెల్లి, అయిటిపాములలో వినియోగించుకున్నారు. మండలవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ప్రజలు,పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. మండలవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో గట్టిబందోబస్తును ఏర్పాటు చేసి ఎన్నికలను పర్యవేక్షించారు.

# దమ్మపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రధాన అభ్యర్థులు

*దమ్మపేట, నవంబర్ 30 ప్రభాతవార్త*

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ దమ్మపేట మండలంలో ప్రశాంతంగా ముగిసింది. గురువారం మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండల వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌కు ఉదయం 7గంటల నుండే ఓటర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బూత్‌ల వద్దకు చేరుకున్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వృద్ధులకు, గర్భవతులను, వికలాంగులను బూత్‌వద్దకు తీసుకువచ్చేందుకు గాను ప్రత్యేక వాహనాలు, వీల్‌చైర్‌లను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా



నాగేశ్వరావు మండలంలోని నాయుడుపేటలో తమ ఓటు హక్కును వినియోగించుకోగా కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ గండుగులపల్లిలో, జనసేన అభ్యర్థి ముయ్యబోయిన ఉమాదేవి పట్వారిగూడెంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒకటి రెండు చోట్ల కొద్దిసేపు ఇవిఎంలు మొరాయించినప్పటికి



పోలింగ్ ప్రక్రియ మాత్రం సాయంత్రం వరకూ సజావుగా, ప్రశాంతంగా సాగింది. ఇదిలా ఉండగా దమ్మపేట మండల వ్యాప్తంగా దాదాపు 71శాతం ఓటింగ్ నమోదు కాబడినట్లు సమాచారం. గత అనగా 2018 అసెంబ్లీ ఎన్నికలను పోల్చుకుంటే ప్రస్తుతం మండలంలో పోలింగ్ శాతం కాస్తతగ్గింది.

# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

అశ్వారావుపేట అసెంబ్లీ స్థానానికి గాను 14 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా గురువారం జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. గత నెలన్నరగా జరుగుతున్న ఈ ఎన్నికల సంగ్రామంలో అన్ని పార్టీల నాయకులు తమదైన శైలిలో గెలుపుకోసం కృషిచేసి నేటి వరకూ పగలు, రాత్రి కష్టపడి ఎన్నికలను ముగించుకోవడంలో సఫలమయ్యారు. అదే విధంగా అధికారులు కూడా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 184పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అదే విధంగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట చర్యలు చేపట్టారు. ఉదయం 6గంటల నుండే ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏజెంట్‌ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి 7గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. సిఐ కరుణాకర్ బూత్‌లను పర్యవేక్షించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహశీల్దార్ కృష్ణప్రసాద్ ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షించారు. ఉదయం నుండే అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్‌లు పెద్ద ఎత్తున తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటలకు ఓటు



వేసేందుకు లోపలకు అనుమతించలేదు. అధికారుల నివేదికల ప్రకారం ఉదయం 9గంటలకు 8.61శాతం, 11గంటలకు 23.9శాతం నమోదు కాగా క్రమ క్రమంగా పోలింగ్‌శాతం పెరుగుతూ వచ్చింది. మద్యాహ్నం 1గంటకు 44.3శాతం, 3గంటలకు 63.75శాతం నమోదు కాగా 5గంటలకు 71.8శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపిన సమాచారం. అసెంబ్లీ స్థానానికి గాను జరుగుతున్న ఎన్నికలలో పలువురు విద్యార్థులు మొదటిసారి తమ ఓటుహక్కును వినియోగించుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఇక అభ్యర్థుల్లో ఎవరు గెలుపొందుతారో అనేది డిసెంబర్ 3న తెలియనుంది. అప్పటి వరకూ అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో భద్రంగా ఉంటుంది. అయితే గ్రామాల్లో గెలుపుపై ఎవరికి వారే ఆయా పార్టీల నాయకుల వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో విజయంపై ముమ్మరంగా బెట్టింగ్‌లు కాస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా డిసెంబర్ 3 సాయంత్రం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# బీబీనగర్ మండలంలో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*బీబీనగర్, నవంబర్ 30 ప్రభాతవార్త*

భువనగిరి నియొజవకర్గ ఎన్నికల్లో భాగంగా బీబీనగర్ మండలంలో గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం పొంద్దు పోయేంత వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. మండలంలో 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏ పోలింగ్ కేంద్రాల్లో కూడా ఈవిఎంలు మొరా యించలేదు. కొంత ఆలస్యంగా ప్రారంభమై ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండానే పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల పోలింగ్ కేంద్రాలైన 116,118,119 బూతుల వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. అలాగే బీబీనగర్ మండల కేంద్రంలోని పోలింగ్ బూతు నెం. 141లో సాయంత్రం వరకు ఓటర్లు క్యూలైన్‌లో ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి ఎన్నికల్లో యువతతో పాటు ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ ఎన్నికల్లో అధిక శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో గ్రామాలకు చేరుకున్నారు. ఉదయం నుంచి వరంగల్-హైద్రాబాద్ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున వాహనాల రద్దీ నెలకొంది. గూడూరు టోల్‌ప్లాజా వద్ద కిలో మీటర్ల మేర వాహనాల రద్దీ నెలకొంది. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. గూడూరు గ్రామంలో బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాడు. రంగాపురంలో బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. వెంకిర్యాల గ్రామంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు, రాయరావ పేటలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బీబీనగర్‌లో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, అన్నంపట్లలో రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, నెమరుగొమ్ముల గ్రామంలో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




# చెదురుమొదురు ఘర్షణలు మినహా ఎన్నికలు ప్రశాంతం

## - తల్లాడలో మండలంలో 87 శాతం పోలింగ్ నమోదు





*తల్లాడ, నవంబర్ 30, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో చెదురుమొదురు ఘర్షణలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 87 శాతం పోలింగ్ నమోదైంది. సమస్యాత్మక గ్రామాల్లో సైతం మండలాధికారులు ఘర్షణలకు తావు లేకుండా ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించారు. ఉదయం తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల్లో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొన్నా ఎస్పైపి. సురేష్ ఆధ్వర్యంలో పోలీస్‌లు రంగంలోకి దిగి ఆందోళనకారులను చెదరకొట్టారు. మల్లారంలో ఓ బూత్, నారాయణపురం, తల్లాడలలో ఒక్కో బూత్‌లలో



పోలింగ్ సరళిలో జాప్యం జరిగింది. నారాయణపురంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, అన్నారుగూడెంలో తహశీల్దార్ వి. రవికుమార్, మల్లారంలో ఏఓ యండి. తాజుద్దీన్‌లు ఇబ్బందికలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో పంచాయితీ ఈఓ వై. సువర్ణ ఉమ ఎప్పటికప్పుడు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీస్‌ల నిర్లక్ష్యం కొట్టచ్చినట్లు కనబడింది. ఆరు బూత్‌లకు ఒక్కరిద్దరే సిబ్బంది ఉండటం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్లు కేవలం బూత్‌ల వద్దే పర్యవేక్షించడంతో సమస్యలు తలెత్తాయి. వికలాంగులు, వృద్దులను వాలంటీర్లు ప్రత్యేక వీల్ చైర్ల ద్వారా



పోలింగ్ కేంద్రాలకు తరలించారు. వైరా జట్పీటిసి నంబూరి కనకదుర్గ తల్లాడలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని స్థానిక తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి, సిపిఎం అభ్యర్థి మాచర్ల భారతి, బిజేపి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు, స్వతంత్ర్య అభ్యర్ధులు నారపోగు ప్రసాద్, మోదుగు చలపతిరావు, మేడి బసవయ్యలు పర్యవేక్షించారు.

# సింగరేణి మండలంలో 82 శాతం పైగా పోలింగ్

### - మూడు గంటలు సమయానికి 66శాతం నమోదు-మంగలి తండాలో 95 ఐదు శాతం ఓట్లు- పేరుపల్లిలో మొరాయించిన ఈవీఎం

కారేపల్లి,నవంబర్ 30, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల సింగరేణి మండలంలో గురువారం జరిగిన ఎన్నికల్లో మండల వ్యాప్తం 82 శాతం పైగా ఓట్లు నమోదు అయ్యాయి పేరుపల్లి గ్రామంలో





మొత్తం 2274 ఓట్లలో 1906 మంది వినియోగించుకొని 83.81 శాతం నమోదయింది. పైగా పోలింగ్ ఉదయం ప్రారంభం కాగానే భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు మధ్యాహ్న సమయానికి 55 శాతం పైగా పోలింగ్ పూర్తియింది రెండు గంటల సమయం వరకురేగేల గూడెం పోలింగ్ బూతు లో 80శాతం పైగా ఓటర్లు ఓటు వేయగా మంగళ్ తండా గ్రామంలో 95 శాతం పైగా ఓటర్లు మూడు గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతతో ఎన్నికలు జరిగాయి



మండల వ్యాప్తంగా మొత్తం 45011 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 22178 మంది ఓటర్లు ఉండగా, 22830 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు నిఘాల మధ్య ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది సమస్యాత్మక గ్రామాలను 13 గుర్తించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



ముందస్తు చర్యలు చేపట్టడంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది పోలింగ్ జరిగే ప్రాంతాలో దివ్యాంగులకు గాయాల పాలైన వారికి వీల్ చైర్ ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బంది సహకరించారు శాంతి భద్రతల విషయమై పోలీస్ శాఖ తీసుకున్న చర్యల ఫలితంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరు వోట్ హక్కును వినియోగించుకున్నారు మొదటిసారిగా ఓటు హక్కును పొందిన యువ ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు.

# కొణిజర్ల మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు





కొణిజర్ల,నవంబర్30,ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలుప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలకు ఆయా గ్రామాల్లో నియమించిన ఎన్నికల సిబ్బంది, పోలీస్ బందోబస్త్‌తో సమర్ధవంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించారు. ప్రత్యేకంగా వైరా ఏసిపి రెహమాన్ వివిధ గ్రామాల్లో ఓటింగ్ బందోబస్త్ తీరును పరిశీలించి ఆయా గ్రామాల సిబ్బందికి తగు సూచనలు చేసి ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు,యువత ఉత్సాహంగా ఓటు వేయడానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నమునగాలలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొని వేలుకి వేసిన సిరా గుర్తు చూపిస్తూ అభివాదం చేసి ఆనందాన్ని చాటారు.

# అధికారుల సమన్వయంతో పోలింగ్ విజయవంతం

## - పినపాకలో 80 శాతం పోలింగ్-రేగా రాకతో ఉద్రిక్తత.. పోలీసుల రంగ ప్రవేశం

పినపాక, నవంబర్ 30, ప్రభాతవార్త పినపాక మండల వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ అధికారుల సమన్వయంతో గురువారం సజావుగా జరిగిందని, 80 శాతం పోలింగ్ నమోదు అయిందని మండల రెవెన్యూ తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు. ఉదయం ఆరు గంటలకు మొదలైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటలకు ముగియాల్సి ఉండగా దుగినేపల్లి, సింగిరెడ్డిపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం 8 గంటల వరకు కొనసాగిందని ఆయన అన్నారు. సెక్టార్ అధికారులు అయిన ఏఇ విజయకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ చంద్రశేఖర్ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటింగ్ ఆలస్యం అయినా తగిన చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నికలు సజావుగా



జరగానికి సహకరించిన అధికారులకు ప్రత్యేక అధికారులకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల పరిధిలోని ఇ.బయ్యారం పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రాల పరిశీలనకు వెళ్లుతున్న తనను అడ్డుకున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు స్థానిక ఇ.బయ్యారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇ.బయ్యారం పోలింగ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 3.30 గంటల సమయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పోలింగ్ కేంద్రానికి వచ్చే ప్రయత్నం చేయడంతో కేంద్ర బలగాలు, సిఆర్పీఎప్ బలగాలు ఆయనను ఆపే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో

తాను ఎమ్మెల్యే అభ్యర్థిని ఖచ్చితంగా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని, తనను ఆపే అధికారం లేదని, జిల్లా ఎస్పితో రేగా ఫోనులో మాట్లాడారు. ఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పీ రాఘవేంద్రరావు అక్కడ ఉన్న కాంగ్రెస్, టిఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టి రేగా కాంతారావును పోలింగ్ కేంద్రానికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఘటన పరిస్థితులను స్థానిక బిఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు.




## తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు



కారేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో సింగరేణి మండలంలో తొలిసారి యువకులు వినియోగించుకున్నారు. ఓటు నమోదు కోసం గతంలో ఒక తేదీ మాత్రమే ఉండగా ఈ సారి ఎన్నికల కమిషన్ అర్హులైన యువకుల అందరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో అనేకసార్లు ఓటు నమోదు కార్యక్రమాన్ని నర్వహించింది. ఎన్నికలకు కొద్ది రోజుల మందు సైతం 18 సంవత్సరాల నుండిన యువకులందరూ ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించడంతో అధిక సంఖ్యలో యువకులు ఓటు హక్కు పొందారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో యువకులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.నోట్ పోటో కలదు

## ట్రాన్స్ జెండర్‌గా మొదటి ఓటు నమోదు

కారేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త :



ఎన్నికల ప్రక్రియలో లో ట్రాన్స్ జెండర్లు తమ ఓటు ఎ ా ర ు ్ న ు వినియెాగించుకున్నారు. సమాజంలో వివక్షకు గురవుతూ జీవనం సాగిస్తున్న చాలా మంది ట్రాన్స్ జెండర్ లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజస్వామ్య పరిరక్షణకు మేము సైతం అంటున్నారు. ట్రాన్స్ జెండర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన వేమూరి కీర్తి ట్రాన్స్ జెండర్ గా మొదటిసారి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వేమూరి కీర్తి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఎటువంటి ప్రలో భాలకు లొంగకుండా అందరూ తమ ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. సింగరేణి మండల పరిధిలో ట్రాన్స్ జెండర్ గా మొదటి ఓటును వేసినందుకు తను ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు.

## మేళ్ళచెరువు మండలంలో ప్రశాంతంగా పోలింగ్

మేళ్ళచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త మండలకేంద్రమైన మేళ్లచెరువులో,మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కప్పల కుంటతండాలో ఈవీఎం 10నిమిషాలు మొరాయించగా దాని స్థానంలో మరొకటి ఏర్పాటు చేశారు.పార్లమెంట్ సభ్యులు,హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పోలింగ్ కేంద్రాలను,ఓటింగ్ తీరును పరిశీలించారు. మండలంలోని పలు గ్రా మాల్లో ఓటర్లతో మాట్లాడారు. వృద్ధులకు, వికలాంగులకు మూడుచక్రాల సైకిళ్ల సౌకర ్యం ఏర్పాటు చేశారు.కొన్ని గ్రామాల్లో ఓటర్లు క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కును ఉపయోగించు కున్నారు. మొత్తంమీద మండలంలో ఎన్నికల హడావుడి పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# సత్తుపల్లి నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతం

## - సత్తుపల్లిలో 84 శాతం పోలింగ్ నమోదు -పోలింగ్ బహిష్కరించిన సత్యంపేట గ్రామస్థులు

*సత్తుపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో గురువారం జరిగిన పోలింగ్ అక్కడక్కడా స్వల్ప ఘర్షణల మినహా నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో ఉదయం నుండి పోలింగ్ మందకోడిగా జరిగి క్రమేపి పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. ఉదయం





7. గంటలకు సత్తుపల్లి నియోజకవర్గంలో 12. 08 శాతం పోలింగ్ నమోదు కాగా, 11 . గంటలకు 32.57 శాతం, మధ్యాహ్నం 1. గంటలకు 44.86 శాతం, 3. గంటలకు 63.07 శాతం, 5. గంటలకు 84 శాతం చొప్పున పోలింగ్ దశల వారిగా పెరుగుతూ వచ్చింది. అక్కడక్కడా నియోజవకర్గంలో సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు మండలాల్లో అక్కడక్కడా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తల మధ్య పోలింగ్ కేంద్రాల వద్ద కొంత స్వల్ప ఘర్షణల మినహా, ఎలాంటి అవాంఛీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. సత్తుపల్లి మండలం, సత్యం పేట గ్రామస్థులు తమకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని, తాము ఎన్నికలను బహిష్కరిస్తున్నామని పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండానే వారు నిరాకరించారు.



నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్లూరు ఏసిపి బి. రామానుజం, సత్తుపల్లి సీఐ జె. మోహన్‌బాబుల పర్యవేక్షణల పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. మండలంలోని బేతుపల్లి గ్రామంలో 236 బూత్ నెంబర్‌లో ఈవిఎంలు నిధానంగా నడవడంతో అక్కడ పోలింగ్ రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. స త్తుపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఆయన సతీమణి మహాలక్ష్మి, కుమారులు తమ ఓటు



హక్కును వినియోగించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.రాఘమయి స త్తుపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 7. గంటల నుండి 11 గంటల వరకు మందకోడిగా సాగగా, క్రమేపి పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. మండలంలోని పలు గ్రామాలలో ఈవిఎంలు నిధానంగా నడవడంతో వార్త రాసే సమయానికి ఆయా గ్రామాలలో పోలింగ్ కొనసాగుతూనే ఉంది.

# నేలకొండపల్లిలో పోలింగ్ ప్రశాంతం

### -మండలంలో 82శాతం పోలింగ్

*నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:*

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ నేలకొండపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసింది.



సాయంత్రం 5గంటల కల్లా మండలంలో దాదాపు 82శాతం పోలింగ్ జరిగినట్లు అధికారుల అంచనా. మండలంలో మొత్తం 49,332 మంది ఓటర్‌లు ఉండగా అందులో పురుషులు



23,649 మంది, మహిళలు 25,682 మంది ఉన్నారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఓట్ల పోలింగ్ 10 గంటల కల్లా 12శాతం పోలింగ్ జరిగింది. ఆతర్వాత కొంత సేపు మందకోడిగా సాగినా ఆతర్వాత పోలింగ్ వేగం పుంజుకుంది.



మధ్యాహ్నం 3గంటల కల్లా దాదాపు 68శాతం పోలింగ్ జరిగింది. ఓటింగ్ సందర్భంగా కొన్ని



గ్రామాలలో రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణలు మినహ మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగానే సాగింది. ఎన్నికల పోటీలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బిజెపి అభ్యర్థి నున్నా రవికుమార్, బిఎస్‌పి అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు వివిద గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సాయంత్రం 5గంటలకు పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్‌లను మాత్రమే అధికారులు ఓటింగ్‌కు



అనుమతించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి





బంధోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

*చింతలపాలెం నవంబర్ 30 ప్రభాతవార్త*

చింతలపాలెం మండలంలో తెలంగాణ సార్వ త్రిక ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకుపోలింగ్ నిర్వహించారు.ఉదయం మందకొడిగా మొదలైన పోలింగ్ కొంత సమయం తర్వాత పోలింగ్ ఊపందుకుంది.వృద్ధులు,వికలాంగులు సైతం ఓటుహక్కును వినియోగించుకున్నారు.మండలకేంద్రంలో మొత్తం 36 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకోగా మొట్టమొదటగా ఓటు వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.చింతలపాలెం మండలంలో 90.26 శాతంగా పోలింగ్ నమోదైంది.ఇందులో అత్యధికంగా పీక్లానాయక్‌తండా గ్రామంలో 95.92శాతంగాను,అత్యల్పంగా దొండపాడు గ్రామంలో 85.11 శాతంగాను పోలింగ్ నమోదైంది.




## కల్లూరు మండలంలో ప్రశాంతంగా పోలింగ్



*కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో అసెంబ్లి ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా సాగింది. మండలంలోని 31 గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేసిన 63 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పోలిస్‌లు పటిష్ఠమైన భద్రతా ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీస్ బలగాలు భారీగా మొహరించాయి. మండలంలో పోలింగ్ సరళిని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరిశీలించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని మర్లపాడు, రఘునాథగూడెంలలో ఈవిఎంలు మొరాయించడంతో రెండు గంటలు పోలింగ్ ఆలస్యమైంది. పోలింగ్ శాతం 79.9 పూర్తైనట్లు అధికారులు పేర్కొన్నారు.

## తన ఓటును వేరొకరు వినియోగించారని బాధితుని ఆవేదన

*మహబూబాబాద్,నవంబర్30,ప్రభాతవార్త*

అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్‌లో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రంలో వాంకుడోతు శ్రీను అనే వ్యక్తి తన ఓటును వెరొకరు వినియోగించుకున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని బూత్‌లో ఉన్న ఎన్నికల అధికారులకు తెలుపగా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శన




*తల్లాడ, నవంబర్ 30, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటు వేసే వారి కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. మాలతి పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచగా ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సిహెచ్‌ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్త ంగా మొత్తం 62869 మంది ఓట్లకుమహిళలు 31362, పురుషులు 31506, ఒక్క ఓటు ఇతరులు ఉండగా మొత్తం 58453 మంది ఓట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 29296, మహిళలు 29157 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 92.98 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.

# బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

**- ఏజెంట్ల సమక్షంలో బాక్సులకు సీల్లు**

**- పోలింగ్ సామగ్రిపై అప్రమత్తత**

**- మెటీరియల్ తరలింపులో జాగ్రత్తలు**

**- ముగిసిన మలిఘట్టం**

రఘునాథపాలెం ప్రభాతవార్త, :

సాధారణ ఎన్నికల పోలింగ్ మలిఘట్టం ముగిసింది పోలింగ్ కేంద్రాల వారీగా ఉదయం



నుంచి రాత్రి వరకు పోలింగ్ విధుల్లో పాల్గొన్న పోలింగ్ అధికారులు సహాయ సిబ్బంది పోలింగ్ బాక్సులను తరలించే ప్రక్రియలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం చేశారు. పోలింగ్ ముగిసిన తదుపరి జిల్లా ఎన్నికల



రిటర్నింగ్ అధికారి నియోజకవర్గ అధికారి సహాయ అధికారికి పలుసూచనలు చేశారు. నిర్దేశించిన సమయం కన్నా పోలింగ్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగడంతో ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలనుండి బయటకు వెళ్లకుండా కట్టుదిట్టం చేశారు. ఇవియంలను ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులకు సీల్లు వేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి కేటాయించిన వాహనాల్లో బ్యాలెట్ బాక్సులు వివి ప్యాట్‌లు, పోలింగ్ అధికారులు సిబ్బందితో బందోబస్తు మధ్య పొన్నేకల్ లోని చైతన్య కిట్స్ కళాశాల్లో అప్పగించారు. అక్కడ వుంచిన బ్యాలెట్ బాక్సులకు గట్టి భద్రతా చర్యల



మధ్య కేంద్ర బలగాలను నియమించారు. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు సిబ్బంది బ్యాలెట్ బాక్సులు అప్పగించి తిరుగుముఖం పట్టారు. ఇదిలావుండగా ఈ నెల 3వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చేయడానికి తలమునకలయ్యారు.




## ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**- తుమ్మల, శ్రీకాంత్, పువ్వాడ, వద్దిరాజు, నామా, విష్ణువారియర్**

రఘునాథపాలెం ప్రభాతవార్త, నవంబర్ 30:

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకొని గురువారం ఓటుహక్కును వినియోగించుకన్న ప్రముఖులు ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం అని దీని విలువ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఓటర్లను చైతన్య పరచారు. సిట్టింగ్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వసంతలక్ష్మి ,డాక్టర్ నయన్, డాక్టర్ అపర్ణతో కలిసి ఓట్లు వేశారు. సిపిఐ జాతీయ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు కుటుంబసభ్యులు వెంటరాగ ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు, లోక్‌సభ సభ్యులు నామా నాగేశ్వరరావు ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి వారివారి సహచరులతో కలిసి ఓట్లు వేసుకున్నారు. జిల్లా పోలీస్ కమీషనర్ విష్ణు వారాయర్ దంపతులు కూడా సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటుహక్కును వినియోగించుకున్నారు. మమత సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, వారి కుటుంబ సభ్యులతో కలిసిఓటుహక్కులో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నాగేశ్వరరావు ద్విచక్ర వాహనంపై రఘునాథపాలెం, వి వెంకటాయపాలెం పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఎన్నికల సరళిని పరిశీలించారు. సిపియం అభ్యర్థి ఎర్రా శ్రీకాంత్ దంపతులు ఓటుహక్కు వినియోగించుకున్న అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసిన సిరా చుక్కను చూపించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటువేసిన అనంతరం కుటంబసభ్యులతో కలిసి వివిధ పార్టీల నేతలు ఓటర్లకు అభివాదం చేస్తూ ఆప్యాయతను చాటుకున్నారు.

# - పల్లెల్లో పోలింగ్ నిర్వహణ ప్రశాంతం

*- తొలిసారి ఓటుహక్కు వినియోగించుకున్న యువతి, యువకులు*

*- 144 సెక్షన్ అమల్లోవున్నా పర్యవేక్షణ శూన్యం*

*- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియ*

*- కేంద్ర ఎన్నికల పరిశీలకుడు ఆకస్మిక తనిఖీ*

రఘునాథపాలెం ప్రభాతవార్త, నవంబర్ 30:

తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ స్వల్ప సంఘటనలు వాగ్వాదాలు, ఘర్షణలు, పరస్పర సంఘటనలు మినహా జరిగిన ఎన్నికల పోలింగ్ లో అధికార యంత్రాంగం ఊపిరి



పీల్చుకుంది. పల్లెల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయ 7 గంటలకే ఎన్నికల అధికారులు సిబ్బంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునేందుకు వారి రాక కోసం నిరీక్షించారు. పల్లెల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు మొత్తం 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రఘునాథపాలెం మండల వ్యాప్తంగా 39,822 మంది స్త్రీ, పురుష ఓటర్లు కలరు, ఈసారి ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి వరుస క్రమంలో బారుల తీరి కనిపించారు. అత్యధికంగా గిరిజన తండాలున్న మండలంలో మహిళా ఓటర్లే పోలింగ్ ప్రక్రియలో అధికంగా కనిపించారు. ఈ ఎన్నికలలో 80 ఏళ్ల



పైబడిన వృద్దులు చేతికర్ర సహాయంతో దివ్యాంగులు ఇతరుల సహకారంతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నంతో ఊపందుకుంది. నువ్వా నేనా అన్న రీతిలో గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు ఉన్నప్పటికి ప్రధాన పార్టీల నాయకులు కార్యకర్తలు బూతుల్లోకి ప్రవేశించి నిబంధనలు ఉల్లఘించారు. పోలీసులు సైతం పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారికి తెలుగు రాకపోవడంతో కొన్ని కేంద్రాల్లోకి రాకపోకలు సాగిస్తు ఓటర్లను ప్రభావితం చేసే క్రమంలో వారిని బయటకు



పంపడానికి నానాతంటాలు పడ్డారు. ఈ మూడు రాష్ట్రాల పోలీసులు ఆయుధాలతో బందోబస్తు పర్యవేక్షించినా చివరకు శూన్యం తప్ప ఏమీ చేయలేక చేతులు ఏత్తేశారు. తొలిసారి 18 ఏళ్ల నిండిన వారికి ఓటుహక్కు రావడంతో యువతి, యువకులు ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సిట్టింగ్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ సందర్శించి ఓటర్లను ఆకట్టుకున్నారు. ఇదిలావుంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్‌ఛైర్లు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లను సైతం ఏర్పాటు చేశారు. జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేకంగా ఐటిబీటి సిబ్బందిని నియమించడంతో వారు విధులు నిర్వహించారు. అదనపు ఎన్నికల అధికారి రఘునాథపాలెం తాహశీల్దార్ లూథర్‌విల్సన్ అన్ని పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తు పోలింగ్ కేంద్రాల్లో



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు పాలేరులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన తన స్వగ్రామం మంచుకొండలో మంద సంజీవరావు తన ఓటు వేశారు. వేపకుంట్ల పోలింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల పరిశీలకులు తుషాహరమహంతి ఆకస్మికంగా





సందర్శించి తనిఖీలు పోలింగ్ సరళిని పరిశీలించారు. వి.వి.పాలెం పోలింగ్ కేంద్రంలో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య ఓటు వేశారు. మంత్రి పువ్వాడ ఎన్నికల ఏజెంట్ కుర్రా భాస్కర్‌రావు అన్నీ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఖమ్మంలోని అభ్యర్థి క్యాంపు కార్యాలయానికి సమాచారం అందించారు.



## నాగార్జునసాగర్‌పై పంతం నెగ్గిచుకున్న ఏపి ప్రభుత్వం

**ఒంగోలు చీఫ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో గేట్లు ఎత్తిన అధికారులు**

**ప్రాజెక్టు కుడికాలువ నుండి నీటి విడుదల**

**2వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు**

**నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఏపి తెలంగాణ మధ్య మరోసారి నీటి వాటా కొరకు వివాదం**

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త:**

నవంబర్ 30 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వేళ నాగార్జునసాగర్ వద్ద ఆర్ధరాత్రి ఏపి పోలీసులు సుమారు 500 మంది నాగార్జునసాగర్ డ్యాం మీదికి రావడంతో తెలంగాణ పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. దీంతో డ్యామ్‌పై 13వ క్రస్ట్ గేట్ వరకు ఇంధ్ర పోలీసులు భారీకేడ్స్ ఏర్పాటు చేసినారు. దీంతో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మధ్య మరోసారి నీటి కేటాయింపుల సమస్య వచ్చింది. ఏపికి రావలసిన నీటి వాటా కోసం ఆర్ధరాత్రి దాటిన తర్వాత ఏపి పోలీసులు చొరబడి నాగార్జునసాగర్ డ్యామ్‌కు ముళ్ళకంచె ఏర్పాటు చేశారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ సమాచారం అందుకున్న మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి డ్యామ్‌పైకి చేరుకొని ఏపి పోలీసులతో మాట్లాడారు. డ్యామ్‌కు సంబంధించి నిర్వహణ విషయం నీటి పారుదలకు సంబంధించిన ముళ్ళకంచెను తీసివేయాలని ఏపి పోలీసులకు సూచించారు. స్పందించకపోవడంతో తన సిబ్బందితో ఆయన వెనుదిరిగి వెళ్ళారు. తెలంగాణ రాష్ట్ర విభజనలో భాగంగా నాగార్జున సాగర్ నిర్వహణను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించింది. నాగార్జునసాగర్‌పై పంతం నెగ్గిచుకున్న ఏపి ప్రభుత్వం ఒంగోలు చీఫ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో గేట్లు ఎత్తిన అధికారులు, ప్రాజెక్టు కుడి కాలువ నుండి నీటి విడుదల, 2వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు.





## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ఓటు హక్కు ఉపయోగించుకున్న అభ్యర్థులు**

**అధికారుల నిరంతర పర్యవేక్షణ**

**గట్టి నిఘా ఉంచిన పోలీస్ శాఖ**


**కే ంద్రాలను తనిఖీ చేసిన అధికారులు**


**ప్రభాతవార్త, సూర్యాపేట**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఒకటి, రెండు చెదురు మదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. వివిధ పార్టీల అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. అధికారులు నిరంతరం పోలింగ్ కేంద్రాలను



పర్యవేక్షించారు. ఆయా కేంద్రాల్లో సమస్యలు ఉత్పన్న ం కాకుండా చర్యలు చేపట్టారు. ఒకటి, రెండు చోట్ల ఈవిఎంలు మొరాయించినప్పటికీ వెంటనే సమస్యను అధిగమించి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా చూశారు. జిల్లాలోని 1201 పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్‌తో పాటు సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు. ప్రతి రెండు గంటలకొకసారి పోలింగ్ సరళి ప్రక్రియను జిల్లా కేంద్రం నుండి అధికారులు పర్యవేక్షించారు. అదనపు పోలీస్ బలగాలను కేంద్రాల వద్ద ఏర్పాటు చేశారు. కొత్త వ్యక్తులు ఎవరినీ కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఓటర్లను మాత్రమే స్లిప్‌లు చూపిస్తేనే ఓట్లు వేసేందుకు అనుమతించారు. తమిళనాడు, ఒడిస్సా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా పోలీస్ బలగాలను రప్పించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల తరువాత పోలింగ్ ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల తరువాత కూడా కేంద్రాల్లో ఓటర్లు ఉండడంతో గేట్లకు తాళాలు వేసి కొత్త వారిని అనుమతించకుండా ఉన్న వారితోనే ఓట్లు వేయించారు. సమయం దాటిన తరువాత ఓట్లు వేసేందుకు వచ్చిన వారిని అనుమతించలేదు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో సాయంత్రం 5 గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 74.11 శాతం, కోదాడ నియోజకవర్గంలో 77.41 శాతం, సూర్యాపేట నియోజకవర్గంలో 72.45 శాతం, తుంగతుర్తి నియోజకవర్గంలో 75.54 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 74.88 శాతం నమోదైనట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 2,35,221 మంది ఓటర్లు ఉన్నారు. కోదాడ నియోజకవర్గంలో 2,37,289 మంది, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,30,359 మంది, తుంగతుర్తి నియోజకవర్గంలో 2,55,017 మంది ఓటర్లు ఉనా ్నరు. సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఓటింగ్ శాతాన్ని పరిశీలిస్తే ఏ నియోజకవర్గంలోనూ 75 శాతానికి మించలేదు. పలుచోట్ల పోలింగ్ పూర్తి కావడానికి ఆలస్యం కావడంతో ఎంత శాతం నమోదైందో రాత్రి 9 గంటల వరకు స్పష్టత రాలేదు. నేరేడుచర్ల మండలం కందులవారిగూడెంలోని పోలింగ్‌బూత్‌లో ఈవిఎం మొరాయించడంతో పోలింగ్ నిర్వహణకు కొంత మేరకు ఇబ్బంది కలిగింది. సమాచారం తెలుసుకున్న అధికారులు వెంటనే టెక్నీషియన్లతో మరమ్మత్తులు జరిపించి పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఆ తరువాత పోలింగ్ సాఫీగా జరిగింది. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పారు. సూర్యాపేటలో బిఆర్‌ఎస్ అభ్యర్థి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఓటు హక్కును ఉపయోగించుకోగా కోదాడలో కోదాడ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నలమాద పద్మావతిరెడ్డిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. నేరేడుచర్ల మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లో హుజూర్‌నగర్ బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి ఓటు వేశారు. నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో కోదాడ బిఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ ఓటు వేశారు. సీపీఎం, బిఎస్పీ అభ్యర్థులు కూడా తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామ్యూల్, బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య, బిఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌లు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని 271 పోలింగ్ కేంద్రాలు, కోదాడ నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 308 పోలింగ్ కేంద్రాలు, తుంగతుర్తి నియోజకవర్గంలో 326 పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్, చింతలచెరువు, రాజీవ్‌నగర్, బర్లపెంట బజారులలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, పోలింగ్ సరళిని ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. పలు సూచనలు ఇచ్చారు. అదే విధంగా కమాండెంట్ కంట్రోల్ సెంటర్ నుండి సీసీ టివి కెమెరాల ద్వారా జిల్లాలో పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్నికల ప్రక్రియ, పోలీస్ బందోబస్తును ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకలు కూడా తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు.





## ఓటు హక్కును వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు

**ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**



**త్రిపురారం,30నవంబర్,ప్రభాతవార్త:**

శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 48పోలింగ్ కేంద్రాలలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలనుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించిన పోలింగ్‌లో ఉదయం పోలింగ్ మందగించినప్పటికీ క్రమేపి పుంజుకుంది. ఎన్నికల సంఘం చేపట్టిన చర్యల్లో భాగంగా ఓటర్లు చైతన్యవంతులై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో బిఎల్‌ఓల సహకారంతో పోలింగ్ సహాయక చర్యలు చేపట్టి వృద్ధులు, దివ్యాంగులకు తోడ్పాటునందించారు. మండల కేంద్రంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మహిళా పోలింగ్ కేంద్రంలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో 71.13 శాతం పోలింగ్ జరిగినట్టు సంబందిత అధికారులు తెలిపారు. నిర్ధేశించిన రూట్ మ్యాప్ అనుసరించి స్థానిక పోలీసులతోపాటు కేంద్ర సాయధ బలగాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు గుంపులుగా ఒకే చోట చేరకుండా చూశారు. మిస్స యిన ఓట్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. మండలంలోని సత్యంపాడు తండా 286 పోలింగ్ కేంద్రంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. డొంక తండా, బడాయిగడ్డ తదితర పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు భారీ సంఖ్యలో బారులు తీరారు. పోలింగ్ సమయం మించిన తరువాత కూడా క్యూలో ఉన్నవారిని ఓటింగ్‌కు అనుమతించారు. వస్రాం తండాలో శతాధిక వృద్ధురాలు వీల్‌చైర్‌లో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు సరిగా ఏర్పాటు చేయకపోవడంతో దివ్యాంగులు ,నిస్సాహాయులు ఇబ్బందులు పడ్డారు.

## పోలింగ్ సెంటర్లను సందర్శించిన అదనపు సిపి తరుణ్ జోషి

**చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త**

ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు రాచకొండ పోలీస్ కమిషనరేట్ అదనపు సిపి తరుణ్ జోషి అన్నారు. గురువారం నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు, భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. బందోబస్తుపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ దేవేందర్, ఎస్ఐ ధనుంజయ్య, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

